# ★ లేదు. గాలివాన లేదు ★

"సావేరి"

[నా శరీరంనిండా అజీర్తివ్యాధి ప్రకోపించడంవల్ల, కడుపులో కొల్లలుగా బల్లలు పెరిగి వేనకువేలు యంత్రాలుగా, మరమనుషులు కడుపులో మూర్కొని, ఢీకొని కడుపుని కత్తిపెట్టి కోసినట్టు యాతనపడుతూ ఇట్టి కలగాంచాను.]

ఒక పెద్ద మైదానంనిండా వచ్చిపడి మిగిలిపోయిన ఒకానొక ఈగవలె, ఇంత పెద్దమేడలో బావురుమంటూ, ఏకాకివిగా ఏదురుగావున్న గోడగడియారంమీద గూడుపెట్టిన పంచరంగుల పిచ్చుకలు, ఎదురుగావున్న విలువుటద్దాలమీద నోళ్లువిప్పి ఆశ్చర్య జనకంగా ముక్కులతో ప్రతిఫలించిన తమ పాపలమీద, కంటిపావల మీద వంగివంగి పొడుస్తూంటే, కిటికీ ఏదురుగా వేసివున్న ఒక కాలువిరిగిన కుర్చీవలె కూర్చుని వున్నాను.

ఒకవేళ—మేడమెట్లు కవతల గోడమీద అందమై బలిష్టమైన తన పావనిచూసి ఓర్వలేక గాలి విసురుకి విభూతివలె రుద్రాక్షమాలలు ధరించి శిరోజాలు తెల్లబడిన రూపసివలె, ధడాలున ముఖమూ చెవులూ పగులగొట్టుకున్న వీధిలాంతరు.

కిటికీఅవతల మైదానం కిరువ్రక్కల యెండిన రొమ్ముల భూములు, మధ్యనుండి వచ్చేవీధి—వీధి ఖాళీగావుంది, ఇంటివెనక ఈగెల ముసురువలె, వ్యాధివలె గాలివాన మూగుతోంది.

వీధిచుట్టూ జవాన్లు, వీధి విరామం లేకుండా వీధిమీద గాభరాగా లారీలు, లారీల్లో జవాన్లు—గంద్రగోళంగా ఏడ్పులు మూల్గులు దావుదెబ్బలు లారీల్లో అల్లకల్లోలంగా పడివున్న జవాన్లు, ఆడవాళ్లు, జవాన్లు!

ఆకాశ స్తంభాలు, విద్యుత్‌రేఖలు దడదడా తెగిపడి వీధిమీద వాలిపోతున్నాయి. గత్యంతర మెరుగక విశ్లేష్టుడనై విచ్ఛేరవడి కూర్చున్న—నాగది తలుపులు వాయుదేవుడు వచ్చి మూసిపోయాడు

దోమలు ముఖంమీదా, నొసలుమీదా కాటు వేస్తుంటే దుర్భరమై ముసుగుపెట్టి ఊపిరాడక దుర్భరమై ముసుకుతీసి గోడమీదగాలిని చొరరాపీయకుండా కాళ్ళకింద శూన్యగోళాలని అట్టిపెట్టే ప్రయత్నంలో పట్టుతప్పి జారిపడి జరజరా నా అరికాళ్ళ మీదుగా కిచకిచలాడుతూ భయపడి చకచక పారిపోతున్న బల్లిజాతులు.. లేళ్ళవలె బల్లిజాతులు.

ఇంటికి ఎదురుగా ఏళ్ళతరబడిగావున్న ఒక వృక్షరాజాన్ని మెరుపుతీగె ఒకటివచ్చి రివ్వున చెట్టుమీదవాలి చెట్టునీ చెట్టు కొమ్మల్ని కాల్చివేసి నఖశిఖ పర్యంతము రెండురెళ్లగాచీల్చి శిరచ్ఛేదం చేసివెళ్ళింది.

నేను మేడమెట్లమీద నిల్చున్నపాటుగా నాకు పంధొమ్మిదివందల నలభై రెండో సంవత్సరం వచ్చినట్టు నా జ్ఞాపకం. ఇట్టి అపరాహ్ణంవేళ కొన్నిఏళ్ళతరబడి- ఆంధ్రాఇన్నూరెన్నికంపెనీ, ఆంధ్రా యూనివర్సిటీలమధ్య నాగురించీ, నా వయసుగురించి జరుగుతూవచ్చిన రేబవళ్ళ రెయిళ్ళమీది కాగితపుయుద్ధాలు కొన్ని వందలుగా చిందరవందరగా ఈ మేడ అడుగు మెట్టు కొట్టులో, అట్టడుగు సొరంగంలో పడి అనాదిగా మూలుగుతున్నాయి.

ఇట్టి అపరాహ్ణంవేళ ఈ మేడప్రక్క నివసించేకారు డ్రైవరు చేతిలో విద్యుద్దీపం సారించి వెల్గించి, వానదుస్తులు ధరించి. ఈమేడ వైభవోపేతంగావున్న ఒకప్పుడు ఇందులో పెద్దదాసీగా వుండివుండి ఇవాళ ఈ వీధిచివర నివసిస్తున్న దాని పెద్దకూతురుదగ్గిర పడుకోడానికి వెళ్తున్నాడు ఇట్లా ముప్ఫయ్యేళ్ళనుండీ ఇదేతీరున ఇదేబాటన వెళ్తూ నన్ను ఈమేడ మెట్లమీద దీగాలుపడి వుండడం గమనిస్తున్నాడు.

గాలిగోడలు వానగోడలు గుంపులుగుంపులుగా వచ్చి పడటంవల్ల వీధిచుట్టూ నిర్మించబడిన ఇళ్ళ వరుసలు, గుళ్ళుగుళ్ళుగా గాలిగోపురాలుగా కూలిపోతున్నాయి.

విశ్వబ్ధం పటాపంచలై పురుషుల మెడల చుట్టూ చేతులు బిగించి గట్టిగా విషాక్కమంగా కావులించుకుని కంఠం లోపలికి ఏడుపు దిగిపోతున్న ఆడవాళ్ళు భయపడి- కుంపటివలె దహించుకుపోతున్న కడుపులు చేతపట్టుకుని మొగవాళ్లని బిగుతుగా కావులించుకుని గడగడ వణకుతూ నీటి మొక్కలవలె అల్లలాడుతున్న ఆడవాళ్ల ఆర్తనాదాలు, ఉరుములవలె అరుపులు విన్పిస్తున్నాయి మెట్లమీద మనిషిని చంపుతున్నట్టు గగ్గోలు విన్పించింది. లేచాను.

గుండెలు చేతులు దగ్గరవచ్చి నిల్చున్నాయి. నిల్చున్నపాటున చేతివ్రేళ్లనిండా చివర్లనిండా గడియారాలు వేనకువేలుగా తగిలింపబడ్డాయి. బరువుగా తూలిపడబోతూ గోడనుపట్టుకుని వ్రేళ్లాడాను. తడుముకుంటూ గోడకి తలఆన్చి గట్టిగా కళ్లుమూసుకున్నాను. వ్రేళ్లతో నొప్పిపెడుతున్న కంటిపాపలు లోపలికి నొక్కుకున్నాను.

గిర్రున సప్తగోళాలు నిరసంగా కళ్లముందు గాలిలో తేలిపోతున్న లేళ్లవలె చెట్లవలె డ్రిల్లువలె గిట్టడవులవలె గిర్రున తిరుగుతున్నాయి. గోడకి చేరగిలబడ్డాను. తలుపులు తనుకొని వానదేవుడు గాలివీసులు తగిలించుకుని నన్ను పరీక్షిస్తున్నాడు.

కళ్లూ చెవులూ చేతులూ కప్పుకున్నాను.

ఎవరో చచ్చిపోయిన ఈయింటి పూర్వనివాసిని నా స్వరపేటిక తంత్రుల్ని లాగివేసినట్టు పటాపంచలై తెగిపోతున్నట్టు గట్టిగా కేక పెట్టాను. ఎవరూ రారు.

పడిపోయిన చెట్టు దగ్గరికి వస్తారుగాని, ప్రజలు పడిపోయిన మనిషిదగ్గరికి వస్తారా?

రారు ఎవరూ రారు.

మెట్లమీద అలికడయ్యింది.

మెట్లమీద లక్ష్యంపెట్టి వింటున్నాను ఎవరు? ఎక్కివస్తున్నారు. అప్పులవాడా ఇట్టి భీతావహమైన వేళ, ఎవరుమరి? కంఠంనుండి వాక్యం పెకలలేదు. జడివాన అలజడితప్ప, ఒట్టి నా భయంతప్ప ఎవరూ రారేమి?

తలుపులు రెప్పపాటున విడివడ్డాయి. జాగ్రదావస్తకి వస్తున్న నేను మళ్లీ త్రుళ్లి క్రిందపడ్డాను.

నా కాళ్లు పెనవేసుకుని మెలికలుతిరుగుతున్న తనువులు. ఒకటి బిడ్డా పదిహేడేళ్ళతల్లి రంగుదుస్తులనుండి శుష్కమై నిర్మలమై మెరుస్తున్న తనువులనుండి దుస్తులనుండి ధారగానీళ్లు, వాన, గాలివాన.

ఆమె దుస్తులు విప్పాను నీళ్లు పిండివేశాను తడిసినఒళ్లు పొడిగా తుడిచాను. జాగర్తగా తల్లడిల్లుతున్న తల్లిని, ఉంగరాలు తిరుగుతున్న బిడ్డనీ రెండుచేతుల్తో, ఖడ్గమృగాలవంటి నా యీ రెండుచేతులతో ఎత్తుకువెళ్ళి నా చాపమీద పడుకోబెట్టాను ఆమె వంటిమీద ఇంతవరకూ ఎట్టి దుస్తులూలేకుండా నీలాంబరధారిణివలె వివస్త్రధారిణివలె కన్పించిన సంగతి నా మనోనేత్రానికి మెరుపువలె తగిలింది ఆమె ఒళ్లనీ ఆమె వయస్సునీ మనస్సు ఊహించుకొని, వెనువెంటనే తెలుసుకొని, తుపాతుణకలై భయాందోళన చెందిన మనస్సుతో. ఆమె తనువునిండా కొత్త దుస్తులు కొన్ని కప్పివేశాను. నా చొక్కా, నా ధోవతీ, రెండు గుండీలూ, కోడిగుడ్డు లాంతరు ఇసుకతో తోమి, దినపత్రికతో తుడిచి వెలిగించి ఆమె తలప్రక్క పెట్టాను.

గోడవైపు కళ్ళుబిగించి మళ్ళీ ఏటవాలుగా కాలు విరిగిన కుర్చీవలె కూర్చున్నాను.

నీరసపడిన నా ముఖమూ చేతులూ మళ్ళీ మెట్ల మీద జరుగుతున్న ఆందోళన వింటున్నవి.

మెట్లమీదుగా ఈడ్చుకుంటూ వచ్చి తలుపు సందునుండి తటాలున వంగి నామీదకి గురిపెట్టిన రివాల్వరూ, చెయ్యీ కన్పించింది. విరిగిపోయేట్టు నోరుతెరిచి ఊరుకున్నాను.

"ఎవరు?" క్రొత్తకంఠం ప్రశ్నించింది నన్ను. నాకు 1942 సం॥ వచ్చింది.

"స్నేహితుణ్ణి"

రివాల్వరు కటాలున మెరిసి గిర్రున ప్రక్క జేబులోకి వెళ్ళిపోయింది.

భద్రంగా నన్ను నేను సర్దుకున్నాను. కోపం దిగమింగుతూ 'ఏంకావాలి?' అడిగాను.

"రక్షణ" "లోపలికిరావచ్చు"

వీధిమీద జనసంపదని తరిమి కొడుతున్నట్టు క్లిక్ క్లిక్ మని గురిపెట్టిన తుపాకులు మ్రోగుతున్నవి. గాభరాగా లారీలు తిరుగుతున్నవి.

ఇంట్లో కాంగ్రెసు—వీధిలో బ్రిటీషు

తలుపులు బిగించి క్రొత్తవాడు, విప్లవకారుడు లోపలికి వచ్చాడు.

'కొద్దిగా నీళ్ళు పట్టుకురా'—ఆజ్ఞాపించాడు. ఇందుకు కోపంవచ్చిందా అన్నట్టు కళ్ళు త్రిప్పి చూశాడు: సేవకుడివలె సర్వ సేవా సపర్యలూ చేశాను కాళ్ళకూ మడిమలమీదా పగిలిన తూట్లుకడిగి, గాయాలకి కట్లుకట్టాను.

"ఈ ఇల్లు ఎవరిది?" ప్రశ్నించాడు.

" "

"ఓ—సూర్యనారాయణ మీ బావ కదూ! అట్లాగా ఔను! ఆయనా నేనూ కలిసే పనిచేస్తున్నాము"

బ్రిటీషు, జవానుమూకలు, గుంపులు గుంపులుగా కూడుతున్న దేశభక్తి, అసంతృప్తి, భయాందోళనా. దేశం నలుమూలలా వ్యాపిస్తున్నది.

"మాబావ 1920లో చచ్చిపోయాడు"

"ఓ.. ఆయన బావపేరుగూడా సూర్యనారాయణ"

"నిజమేనండి"

* * *

ఒంటరితనాన్ని సహించలేక 'ఏమిటి ఆలోచిస్తున్నారు?' భయభయంగా అడిగాను. ఇది అడగవల్సిన ప్రశ్న కాదా అనుకుని, అడిగితే ఏమి ప్రమాదం సంభవిస్తుందో ననుకుని 'అబ్బే యేమీ లేదు'

ఏమీలేదు? ఒట్టినే ఆలోచన్లా? ఆలోచన్లకి అర్థంలేదు? ఆలోచనలంటే ఇద్దెన్లా ఏమిటి? ఏమిటయ్యా? నేనంత వెర్రిబాగులవాడి ననుకున్నావా బావుంది. వొట్టి మూర్ఖుణ్ణనుకున్నావా ఐతేనువ్వు నేది? ఏమీ ఆలోచించడం లేదూ—అనేనా?

ఇంకా ఎక్కడ ఏ రైలుస్టేషను మిగిలివుంది అనా. పట్టాలు తొలగడీయడానికి నిర్ణయింపబడ్డావా? వేళయిందా? వెళ్దామా వొద్దాఅని సందేహిస్తున్నట్టున్నావు. లేకపోతే సీసంచీ సీసంచీలో రెంచీలు, ఆపెద్దపెద్ద సుత్తెలూ అవన్నీ ఎందుకు?

ఐతే నాకేమీ తెలియదనుకున్నావ్?

* * *

వెధవపీడా నాయింటి మీదకి వచ్చి పడిందేదేమిటి? వెధవ పీనుగ. ఆ పోలీసు చేతుల్లో నన్నా చచ్చాడుకాదేమని లోలోపల ఏడుస్తున్నావా ఇట్లా నన్ను గురించి ఎక్కడ అనుకుంటాడో, దానిఫలితం ఏమవుతుందోనని కంపించిపోయాను.

"బాపాలాల్ నా స్నేహితుడు!"

బాపాలాలే? వాడు పెద్ద కోటీశ్వరుడు. బాపాలాలే? విప్లవకారిలా కన్పిస్తాడు, చెప్పడం భాగ్యవంతుల మంచినిగురించా నాకేమీ అర్థంకాలేదు—

'ఇప్పుడే రైలుదిగి వచ్చాను'

"..... ..." మంచిది!

"మీరు రక్షణింపస్తారని విన్నాను"

"... ..." శుభం.

ఇంకేం, తెరగాపడివుంది. తినిపోండి, వద్దన్నానా—

"ఇదుగో ఈసిగరెట్టు కాలవండి"

"అబ్బే, నేను బర్కిలీసిగరెట్లు తప్ప మరేవీ కాల్చను. ఐనా ఒకటియివ్వండి, కాల్చిచూస్తాను. బ్లేడుగీట్లకి తెగుతున్న చేతి వ్రేళ్ళ లాంటి మెత్తటివ్రేళ్ళలా సిగరెట్లు.

"టీ పెడతారా?" వాడు—"అర్ధరాత్రా?" నేను —"ఇది మధ్యాహ్నం" వాడు.

ఇది గాలివానవచ్చి చెట్లూ, సంసారాలూ, గొడ్లు, వీథులూ, ఊళ్ళూ క్లిష్టకాలవలో కొట్టుకొచ్చి ఇది రెండోరోజు గాలివాన మధ్యాహ్నం. ఆకాశాన్ని కారుమొబ్బులు కప్పివేసి, అర్ధరాత్రి వలె అగుపిస్తున్న మధ్యాహ్నం. ఒక్క చంద్రుడూ నక్షత్రాలులేని ఆకాశం; నక్షత్రపంక్తులు చచ్చిపోయి మధ్యాహ్నం అర్ధరాత్రి

ఆ గంతకుడు ముఖం అల్లకల్లోలంగా పెట్టి

"ఇంటిలో ఎక్కడో అలికిడిగావుంది?"— రివాల్వరు తీశాడు "అబ్బే ఏమీలేదు?"

గాలివానకి కొట్టుకొస్తే నా దుస్తులు చుట్టబెట్టి విశ్రాంతిగా పడుకోబెట్టిన ఆమెను వ్రేలుపెట్టి చూపిస్తూ వాడు:

"ఆవిడ మీ భార్యా?"

"అబ్బే! ఎవరో అనాధ" నాలిక కొరుక్కున్నాను

"అనాధ?- "ఓ మాటఒకటీ నువ్వు ఇక్కడ వున్నావేం"- అడిగాడు,

మాటఒకటి కళ్ళువిప్పి బొవట్టు తలఊపింది. వాడు నావైపు తిరిగి "మీరు కొద్దిగా ప్రక్క గదిలోకి వెళ్ళండి మేము రహస్యం మాటలాడుకోవాలి" నాతో చెప్పాడు,

ఏమీ అర్థంకాక కళ్ళు అప్పగించి వాళ్ళిద్దరినీ ఒక్కసారి వెధవఅనుమానంతో పరికించి బైటికి వెళిపోతూ నేను ఆమెవైపు భయంభయంగా కళ్లు దించి క్రీగంటచూశాను. ఆమె నావైపు ఓ త్తిగిలి విదావించి జాలిగా చూసింది, దగ్గరికి రమ్మని సైగచేసింది, వెళ్లాను.

నా మెడచుట్టూ చేతులు బిగించి కళ్ళలో కళ్ళుపెట్టి మళ్లీ ఒక్కసారి గట్టిగా కళ్ళుమూసుకుంది. అయిష్టత ప్రకటించింది. ఫాలంమీదా, మెడమీదా చొక్కావిప్పి హృదయంమీద ముద్దులాడింది. గట్టిగా కౌగలించుకుని, నా చెవిలో చిన్న రహస్యం గనగన చెప్పింది.

"విన్నకాదూ వెళ్ళమంటుంటేనే?" గర్జించాడు వాడు.

నా మనస్సులో రివాల్వరులు గిర్రుపతిరిగా [illegible] గదిగదా బైటికి వెళ్తున్నాను.

నాఇంటిలోనే నామీద అజ్ఞాపన, వెధవ ఇల్లు నేనూ ఈ దుస్తులూ, డబ్బూ. 'ఇది నాదికాదు' అని ఎప్పుడైతే అన్నిటినీ తొలగవేసుకుని సర్వసంగపరిత్యాగం చేస్తామో అప్పుడే విముక్తి. అంతవరకే ఐంరూటం తప్పదు. రగడ వుండక తప్పదు. ఐతే చేతిలో డబ్బు లేకపోతే లోకం ముందు ఓడిపోయినట్టు కన్పించటూ! కనక లోకంముందు-

అతిశయం ఏమీ లేనట్టుగా నేను మెట్లగగ్గిర ఏమీ తెలియని ఒట్టి మూర్ఖునిలా ఆలోచిస్తూ కూర్చుని వున్నాను. వాడు బైటికివచ్చాడు,

"ఏమిటి చెప్పు?" అడిగాడు.

"ఏముంది"— కళ్ళు ఒప్పగించాను.

"పోలీసుల్ని పిలుస్తావా?"

నా మనస్సులోని విషయం వీడికెలా తెలిసింది?

"నీకు ప్రాణాలమీద తీపిగనక లేకపోతే పర్వాలేదు. నీ యిష్టంవచ్చినట్టు కానియ్యి!"

అమ్మో! రివాల్వర్!

"ఏమీలేదు మీరు మాటలాడుతుండండి. నేను వెళ్ళి టీ చేసుకొస్తాను. మనం స్నేహితులం" అన్నాను.

నవ్వి వాడు తన నల్లటి కళ్ళాసువల్లు కనబరచి

"ఔను మనం స్నేహితులం" పరామర్శ చేశాడు పేరు అడగటానికి భయపడ్డాను. అడగటం మనకేమిటి అవసరం అనుకుని తృప్తిపడ్డాను,

తలుపులవద్ద గాలిమూలుగు వినిపిస్తున్నది. రెండు గ్లాసుల్లో టీ తీసుకుని గదిలోకి వెళ్ళాను.

వాళ్ళిద్దరూ లేరు. నా నాపగూడా లేదు. ఏమిటి చెప్మా. ప్రక్కగదిలో ఏడుపువిని వోరు చేతుల్తో గట్టిగా నొక్కుతున్న గాలిబరువు విని తలుపు కొట్టాను వణుకుతూ-

"టీ తెచ్చాను"

"అక్కరలేదు"

"ఇందాక పెట్టమన్నారు?"

"అక్కర లేదని చెబుతుంటే!" గద్దింపుకి అదరిపడ్డాను. "వాడు నీ మొగుడుకాదూ?" లోపల ఆమెని అడుగుతున్నాడు. తలుపుచాటున చెవులుతగిలించి విన్నాను.

"ఉహూ, కాదు"

"మరెవరు?"

"అనాధని."

"వాడు?"

"అనాధని!"

"ఆ గొలుసు యివ్వ పోతాను." "బంగారు కాదు గిల్టుసొమ్ములు." "దొంగముండా" నెత్తిమీద రపీమని కొట్టాడు గడ్డంక్రింద పిడికిలితో పొడిచాడు. రివాల్వరు జేబునుండితీశాడు.

"ఇస్తావా, చంపేదా?" గొలుసు బలవంతాన తెంచుకొని పారిపోయాడా? కిటికీనుండి, పీళ్ళ పైపుమీదనుండి ప్రాకి, పారిపోయాడా? తెలియదు. మూర్ఛిల్లి నేలకొరిగాను బంగరు పళ్ళెరం వలె గోడకి చేరగిలపడ్డాను. కళ్ళు విప్పి చూశాను ఆవిడచెప్పిన రహస్యం గుర్తుకి వచ్చింది.

ఐతే ఆవిడమాట ఒకటికాదూ?

ఏమో, భగవాన్! ఈ ఆపదనుండి రక్షించు. ప్రార్ధించాను. వాడు బైటికివచ్చాడు.

నేను వున్నాను వాడూ వున్నాడు అక్కడ వాడు నేను లేనట్టుగానే ప్రవర్తించాడు.

పెట్టెలు వావనకొడుతున్న తడిసిన సబ్బు పెట్టెను, అన్నీ తెరిశాడు- అబ్బే! నాదగ్గర డబ్బు లేదే!—అన్నీ చెల్లాచెదరు చేశాడు, పెట్టెల్ని కాళ్ళతో తన్నాడు. అట్లా కెలక్కపోతే అడిగితే నేనుయివ్వనూ? (చండా) నాదగ్గర డబ్బు లేదన్నాను గనకా?

"ఏం కావాలి ధైర్యంచేసి అడిగాను.

"పెన్సిలుముక్క? (వాడు)- పేకముక్కలు కాదూ?"

"మొన్న దాసీది ఊడ్చివేసినట్టుంది."

"నిద్రపోతున్నావా?" అడిగాడు. బంగారు వడ్డాను. గల్లుగల్లున నవ్వాడు. "ఈ గొలుసు ఎలావుంది?" ఎక్కడిది అడుగుదా మనుకున్నా నోరు రాలేదు.

"దానికేం బంగారంలా వుంది!"

"సేట్ బాపాలాల్ నా స్నేహితుడు."— వాడు.

"పోలీసు హై కమీషనర్ మా నాన్న"— చెప్పాడు

"ఆ గాలోనా?" "ఉహూ అన్నీ తెలిసినట్టు చెబుతావే.

"ఒట్టి దొంగవెధవలా వున్నావు!"— నా ఋంటిలో నా సమక్షాన "విప్లవకారివి!"— నేను "లాహోరులో"- వాడు "దేశంకోసం"!" నేను, "గొలుసు బాబోయ్ నా గొలుసు!" (ఇంకెవరు)

* * *

వాడు నాప్రక్కనే కూర్చుని నిద్రపోతున్నాడు ఆవిడ మాటలు స్ఫురించాయి నాకు ఆవిడ చెప్పిన రహస్యం మెల్లిగా నేలమీద ప్రాకుతూ వెళ్ళాను. ఆవిడ నీరసంగా దావలాచుట్టుకుని- పడుకునివుంది. ఆమెని ఒళ్ళోకి తీసుకుని తల నిమిరాను చేతులు ముద్దుపెట్టుకున్నాను. చెంపలకి రాసుకున్నాను

ఆమె కళ్ళువిప్పి, పంధికొట్టిన బిడ్డవలె" నా గొలుసు దేవుడోయ్, నా గొలుసు!" ఏడ్చింది. "ఏమయింది?" అడిగింది నన్ను "గిల్టుదా?" "ఉహూ!" బంగారం?" మూస బంగారం! "వెళ్తున్నాను"- లేచాను చేతులు వెనక్కి కట్టుకున్నాను పెద్దపెద్ద అంగలువేసుకుంటూ వెళ్లాను. మెల్లగా భయపడుతూ నిద్రపోతున్నవాణ్ణి భుజం తట్టి లేపాను "ఏమిటి?" అడిగాడు.]

"ఆ అయితే ఏమిటోయ్ ఆ వెధవ ఏడుపు త్వరగా కానీయ్?"

"ఆఁ ఏమీలేదు. ఒకరోజు ఎవరికీ తెలియకుండా ఇనప్పెట్టె తెరిచాను. రివాల్వరంటే నాకెంతో ప్రేమసీ. మా నాన్నదగ్గర పేష్కష్ కూడా ఉండేది-"

"అయితే ఏమిటోయ్ నువ్వుచెప్పేది!" వెధవది నాకు సూటిగాచెప్పే నుగుణంలేదు.

"ఏ రివాల్వరు చూపిస్తాను" "అంతేనా!" రివాల్వరుతీసి గుళ్లవిప్పి జేబులోతీసుకొని "ఊ తీసుకో" అన్నాడు

"ఓహో ఎంతబాగావుంది నేను ప్రపంచంలో నా కోరికల్లా ఒక్క రివాల్వరే!''

"మంచిదే ఎవడినన్నా చంపాలనివుందా? యేమిటీ అహింస అమ్మో అహింస "అబ్బే సరదా."

"ఏది ఒక గుండుకూడా యివ్వు."

"ఎందుకు ఒట్టి వెర్రిబాగులవాడిలా వున్నావు. ఆత్మహత్య చేసుకోవుగదా?" అడిగాడు నన్ను.

"అదికాదు గోడకి గురిపెడతాను, నాకు చేత నవుతోందో, లేదోనని.''

"ఏడిసినట్లేవుంది, పోయి పడుకో." చిన్న ప్పుడు మీ అమ్మ చెప్పలేదూ- "నిద్ర లేకపోతే జబ్బుచేస్తుంది."

—రివాల్వరు ఊదలాక్కున్నాడు, "వెధవ అన్నీ దొంగవేషాలు! "ఎంతధైర్యం నన్ను ఎదు రుగా పట్టుకుని నన్నే। ఎంత ధైర్యం

"వెధవ్వి ఏదో రక్షణ ఇస్తావనివస్తే- నువ్వు చేసే ఘనకార్యం ఇదా- నేను పోతున్నాను."

"క్షమాపణ వేడుకుంటాను ఉండండి. ఈ గాలివానలో ఎక్కడికని పోతారు?"- ప్రాధేయ పడ్డాను, (మరి వాడిదగ్గర గొలుసు చిక్కుకు పోయిందిగదా!)

"నాకు పనులేవీ లేదా యేమిటి! ఇంతతిని (గాడిద బిడ్డ కోమలంలా) ఇంట్లో ఆడదానికి మల్లే పడివుండడ మనుకున్నావా?"

— ఔను మీరుగనక లేకపోతే దేశం కాలి పోయ్యే[illegible]! —

"కాస్సేపు విశ్రాంతితీసుకొని పోండి. మీ యిష్టంవచ్చిన చోటుకి వెళ్ళండి-"

"అట్లాగే"

ఇంకో చిరిగిపోయిన చాపతెచ్చి అయనకు యిచ్చాను, నేను ఒట్టి నేలమీదే పడుకున్నాను. గట్టిగా నా ఒళ్ళు, ఎముకలు చల్లగా బండలకి తగులుతున్నాయి. ఇద్దరమూ నిద్రపోతున్నాము, అనుమానిస్తున్నాము నటిస్తున్నాము. ఇద్దరమూ మేలుకునే వున్నాము,

కొద్దిగా అలికడయ్యింది. బైట ఏకసంతత ధారాఖారంగా జోరున గాలీ వర్షం. ఒళ్లు కొద్ది కొద్దిగా చల్లబడి -32 డిగ్రీలదగ్గర మంచుగా మారిపోతున్నది.

ప్రక్కకి ఒత్తిగిలినట్లు నటించి, సగానికి కళ్లువిప్పి చూశాను. యేడీ? వాడు యేడీ? లేడు వాడు ఎప్పుడో వెళిపోయాడు. కళ్లు చిల్లలు పొడుచుకుని చూశాను- మొద్దునిద్ర- తిట్టు కున్నాను- నా నొసటిమీద నా చేత్తోటి కొట్టు కున్నాను-

ప్రక్క గదిలో ఆవిడ ఇంకా పలకరిస్తుం దేమో- గొలుసు సంగతి హెచ్చరిస్తుందేమో- భయపడ్డాను- విస్తుపోయాను వీళ్లకీ నాకూ సం బంధం ఏమిటి? వాళ్ళ ప్రశక్తి నాకెందుకు? చిన్నబోయాను-

తడుపుకుంటూ ఆ చీకటిలో ప్రక్క గదిలోకి వెళ్లి, చాపమీద పడుకున్న ఆమె పెదవులకోసం వెతికాను- చేతికి ఖాళీగా నేల చల్లగా తగిలింది-

చాప- గదిలో లేదు- దీపం గదిలో లేదు- ఆమె లేదు- గదిలో పెట్టెలు లేవు- ఇవేవీ లేన ప్పుడు అసలు ఆగదీ లేదు-

రుష్యమూక పర్వతంనుండి క్రిందపడ్డాను- అన్నీ చూస్తున్నాను- చనిపోయాను క్రింద పెట్టారు- నన్ను మోసుకెళ్తున్నారు- ఇట్టి నాశవ దహనం చేయడానికి శ్మశానానికి, నేను అన్నీ చూస్తూనేవున్నాను-

ఇట్టి నా ఆకస్మిక మరణంనుండి లేచిన వచ్చిన నేను మళ్లీ కళ్లువిప్పి చూశాను-

నేను మంచంనుండి క్రిందపడి వున్నానుం ఎవరూలేరు- ఇంటివెనక వర్షంలేదు- మైదాన- మేడ పరిమళాలు—— వీధి ఖాళీగా లేనేలేదు- వీధి చుట్టూ జవానులు లేరు- నేను పడుకునివున్నది రెండుగదులేవున్న వొక చిన్న భవంతిలో- ఎవరూ లేరు- ఏకానేకులైన మొగవాళ్ళతో కాపురం చేస్తున్న అట్లాంటి ఆడమనిషి మాయింటి కెదు రుగావున్న వీధిఅవతలివీధిలో కాపురముంటున్నది-

నా మంచంప్రక్కనే పడివున్న అంతవరకూ వినియోగించని ఆటోమెటిక్ ప్రిస్టల్ తీసి వీధిలోకి గిరాటుపెట్టాను-

వొళ్లు రేడియేటర్ లా వొణికి- అపులించే సరికి నోటిదగ్గర ఎముకలు పట్టుకుపోయి జీర్ణ కోసందగ్గర వొక్కతాపు తన్నింది- కళ్ళ క్రింద నల్లటిజీరలుపడి, కళ్లు చెంపలు లోతుకి లాక్కు పోయాయి-

గడియారం చేతులుచూచి ప్రొద్దెక్కిందని భయపడి మళ్లీ ముసుగుపెట్టి దుర్భరంగా ఆలో చనారహితంగా పడుకున్నాను మళ్లీ నిద్రకి-